



# కరపత్రం

SINCE 2014

మంగళవారం డిసెంబర్ 24 2024 | సంపుటి :0 | సంచిక : 76 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు: 4


## అల్లు అర్జున్ నివాసం వద్ద ఆందోళన కేసు.. ఓయూ జేఏసీ నేతలకు బెయిల్

- సినీనటుడు అల్లు అర్జున్ నివాసం వద్ద ఆందోళన కేసులో అరెస్టయిన ఓయూ జేఏసీ నేతలకు బెయిల్ మంజూరైంది.
- వనస్థలిపురంలోని న్యాయమూర్తి నివాసంలో ఆరుగురు నిందితులను జూబ్లీహిల్స్ పోలీసులు హాజరుపరిచారు.
- వారికి న్యాయమూర్తి బెయిల్ మంజూరు చేశారు. ఒక్కొక్కరు రూ.10వేల చొప్పున రెండు పూచీకత్తులు సమర్పించాలని న్యాయమూర్తి ఆదేశించారు.



2లో

హైదరాబాద్: అల్లు అర్జున్ ఇంటి వద్ద ఓయూ ఐకాస నేతలు ఆదివారం సాయంత్రం ఆందోళనకు దిగారు. టమాటాలు విసిరి.. పూలకుండీలు ధ్వంసం చేయడంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. జూబ్లీహిల్స్‌లోని నివాసం వద్దకు చేరుకున్న ఐకాస అధికార ప్రతినిధి బోనాల నాగేశ్ మాదిగ, ఛైర్మన్ రెడ్డిశ్రీను ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షుడు బైరు నాగరాజుగౌడ్, కన్వీనర్ పి.ప్రకాశ్, నాయకుడు సి.మోహన్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి బుద్దా ప్రేమ్‌కుమార్‌గౌడ్,

## ఎస్‌హెచ్‌జీలకు 231 ఎకరాల్లో సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు: సీఎస్ శాంతికుమారి

హైదరాబాద్: స్వయం సహాయక బృందాలకు (ఎస్‌హెచ్‌జీ) తొలి విడతలో 231 ఎకరాల్లో సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతి కుమారి తెలిపారు. ఎస్‌హెచ్‌జీలకు ఉపాధి కల్పన, సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, ఎలక్ట్రిక్ బస్సులు ఇవ్వడంపై సీఎస్ సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 జిల్లాల్లో 231 ఎకరాల్లో సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఆలయ భూముల్లో మహిళా సంఘాలకు సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఇందుకోసం 6 నెలల్లోగా చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎస్ ఆదేశించారు. మరోవైపు జిల్లా సమాఖ్య భవనాల నిర్మాణాలను వచ్చే ఏడాది జూన్ నెలాఖరులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మాదాపూర్ ఇందిరా మహిళా శక్తి బజార్‌లో జనవరి 25లోపు 'సరస్ మేళా' ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.



## ఏడాదిన్నరలో 10 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం

- తమ ప్రభుత్వ పాలనలో ఒకటిన్నర ఏళ్లలో 10 లక్షల మంది యువతకు ఉద్యోగాలు ఇచ్చినట్లు ప్రధాని మోదీ పేర్కొన్నారు.

దిల్లీ: తమ పాలనలో యువతకు పెద్ద మొత్తంలో ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. గత ఒకటిన్నర ఏళ్లలో 10 లక్షల మందికి ఉద్యోగాలిచ్చామన్నారు. దేశ చరిత్రలో ఇది పెద్ద రికార్డ్ అని పేర్కొన్నారు.



2లో

## పివికి సిఎం రేవంత్ రెడ్డి నివాళి

భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 20వ వర్ధంతి సందర్భంగా ఆయనకు పలువురు నేతలు ఘనంగా నివాళి అర్పించారు. సిఎం రేవంత్ తన నివాసంలో పివి చిత్రపటం వద్ద ఘనంగా నివాళి అర్పించారు. పివి ప్రధానిగా చేసిన సేవలను స్మరించుకున్నారు. దార్శనిక నేత పివి అని కొనియాడారు. తెలుగు ముద్దుబిడ్డ ప్రధానిగా దేశానికి దిశా నిర్దేశం చేశాడని కీర్తించారు.



## డిసెంబరు 30న తెలంగాణ మంత్రివర్గ సమావేశం

డిసెంబరు 30న తెలంగాణ మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు.

హైదరాబాద్: డిసెంబరు 30న తెలంగాణ మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. రైతు భరోసా, రేషన్ కార్డుల జారీ విధివిధానాలపై చర్చించే అవకాశముంది. భూమిలేని పేదలకు నగదు బదిలీ, యాదగిరిగుట్ట ఆలయ బోర్డు అంశాలు కూడా చర్చకు వచ్చే అవకాశముంది.



## క్విక్ రెస్పాన్స్, టెక్నాలజీతో క్రైమ్ రేట్ తగ్గించాం

- విజిబుల్ పోలీసింగ్, క్విక్ రెస్పాన్స్, టెక్నాలజీని ఉపయోగించి క్రైమ్ రేటు తగ్గించామని రాచకొండ సీపీ సుధీర్‌బాబు తెలిపారు.
- 2024లో మొత్తం 33,084 కేసులు నమోదయ్యాయని చెప్పారు.
- కమిషనరేట్ పరిధి నేర వార్షిక నివేదికను ఆయన విడుదల చేశారు.
- ఈ సందర్భంగా సీపీ మాట్లాడారు.

2లో



## పారదర్శకంగా ఉద్యోగనియామకాలు

### రోజ్‌గార్ మేళాలో నియామకపత్రాలు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



- అభ్యర్థుల ప్రతిభ ఆధారంగా ఉద్యోగాలు కల్పిస్తున్నామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు.
- చాంద్రాయణగుట్ట సీఆర్పీఎఫ్ గ్రూప్ సెంటర్‌లో రోజ్‌గార్ మేళా కార్యక్రమాన్ని ఆయన



కేంద్ర ఉద్యోగాలకు ఎంపికైన 526 మందికి ఆయన నియామక పత్రాలు అందజేశారు. దేశ వ్యాప్తంగా 71 వేల మందికి నేడు నియామక పత్రాలు అందజేస్తున్నట్లు చెప్పారు. పూర్తి పారదర్శక విధానంలో ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. దళారుల మాట విని మోసపోవద్దని ఉద్యోగార్థులకు సూచించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 10 రోజ్ గార్ మేళాలు పూర్తి అయ్యాయని, ఇది 11 వ మేళా అని ఆయన అన్నారు. ఈ రోజుతో కలుపుకొని సుమారుగా పది లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామన్నా. ప్రతి నెల ఉద్యోగ నియామకాలు జరగాలి, ఖాళీలు ఉండొద్దు అని ప్రధాని ఆదేశాలు ఇచ్చారన్నారు. అందుకే రెగ్యులర్ గా నియామకాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. గతంలో ఉద్యోగ నియామకాల్లో అవినీతి జరిగేది.. ఇప్పుడు పూర్తిగా పారదర్శకంగా నియామకాలు జరుగుతున్నాయని, నా మంత్రిత్వ శాఖలో మొత్తం రెగ్యులర్ కాంట్రాక్టు ఇతర కలిపి 8 లక్షల ఉద్యోగులు ఉంటారు? ఖాళీలను వెంటనే భర్తీ చేస్తున్నామన్నారు. కరోనాతో ఎన్నో దేశాలు ఆర్థికంగా అతలాకుతలం అయ్యాయని, మన దేశంలో తయారు అవుతున్న మొబైల్ ఫోన్‌లను అభివృద్ధి చెందిన దేశాలకు ఎగుమతి అవుతున్నాయని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. మన దేశంలో 5జి సేవలు అందుతున్నాయి? చాలా దేశాల్లో 5జి లేదని ఆయన అన్నారు. అతి తక్కువ ఛార్జ్ తో నెట్ సేవలు అందిస్తున్న దేశం మన దేశం అని, దేశం లో ఐఖఎ/డిజిటల్ ట్రాన్సాక్షన్స్ పెరిగాయన్నారు. డిఫెన్స్ పరికరాలు ఎగుమతి చేస్తున్నామన్నారు. మన దేశ యువత అతి తొందరలోనే ప్రపంచాన్ని శాసిస్తుందన్నారు కిషన్ రెడ్డి. మన తల్లి దండ్రులను, మన గ్రామాన్ని, మన మాతృ దేశాన్ని, మన గురువులను ఎప్పటికీ మరవకూడదన్నారు. అభివృద్ధి, సంక్షేమం అందరికీ చేరాలన్నదే తమ ఆకాంక్ష అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. హకీంపేట్‌లోని నిసా కేంద్రంలో నిర్వహించిన రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కేంద్ర ఉద్యోగాలకు ఎంపికైన 340 మందికి నియామక పత్రాలు అందజేశారు.

## అల్లు అర్జున్ ఇంటిపై దాడి ఘటనలో నలుగురు కొడంగల్ వాసులు: డీకే అరుణ



2లో

హైదరాబాద్: సినీనటుడు అల్లు అర్జున్ ఇంటిపై దాడిని భాజపా ఎంపీ డీకే అరుణ ఖండించారు. దాడి ఘటనలో నలుగురు కొడంగల్ వాసులున్నారని ఆమె ఆరోపించారు. జైలు నుంచి విడుదలైన లగచర్ల రైతులను డీకే అరుణ పరామర్శించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. అల్లు అర్జున్ ఇంటిపై దాడి ఘటన నిందితుల్లో ఒకరు కాంగ్రెస్ జడ్పీటీసీగా పోటీ చేశారని.. ఆ పార్టీ నేతలే ఈ దాడి చేయించారనే అనుమానం కలుగుతోందన్నారు.

## గాంధీభవన్‌కు వెళ్లిన అల్లు అర్జున్ మామ.. స్పందించిన పీసీసీ అధ్యక్షుడు



2లో

హైదరాబాద్: కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీని హీరో అల్లు అర్జున్ మామ, కాంగ్రెస్ నేత చంద్రశేఖర్ రెడ్డి గాంధీభవన్‌లో కలిశారు.

# సింగరేణి విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో సింగరేణి డే వేడుకలు.

**కరపత్రం రామగుండం డిసెంబర్, 23:** సింగరేణి సంస్థ స్థాపించబడి 135సంవత్సరాలు నిండిన సందర్భంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కొర్రెముల సుప్రభాత్ టౌన్ షిప్ లో 136 వ సింగరేణి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ,సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం దండంరాజు రాంచందర్ రావు అధ్యక్షత జరిగింది. ఈ సమావేశం లో అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాట్లాడుతూ దాదాపు 30, 40 సంవత్సరాలు కష్టపడి దేశానికి వెలుగు నిచ్చిన రిటైర్డ్ కార్మికులకు తక్కువ పెన్షన్, తగిన వైద్య సౌకర్యాలు లేకపోవటం వలన చాలా బాధ పడుతున్నారని, తెలిపారు. కావున బొగ్గు యాజమాన్యాలు, ప్రభుత్వాలు



కనీస పెన్షన్ 15,000 రూపాయలు చెల్లించాలని, అన్ని రకాల అపరిమిత వైద్య సేవలు అందించాలని, సమావేశం తీర్మానించారు. ఈ సమావేశం లో సుదూర ప్రాంతాల నుంచి దాదాపు 200 మంది హాజరైనారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దండంరాజు రాంచందర్ రావు, ప్రధాన కార్యదర్శి బుపెల్లి బానయ్య, ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, ఉపాధ్యక్షులు బంగారి రాజయ్య, కంచె బీరయ్య, సలహాదారులు టి.ఉమాకార్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఎస్.నర్సింగ్ రావ్, గీసా కనకయ్య, కార్యవర్గ సభ్యులు జి.వి.రాజీ రెడ్డి, లక్ష్మీ నారాయణ, ఎం.రాజా నర్సు, ఏ.ప్రభాకర్, అరుల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.అలాగే సీనియర్ సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ బుచ్చి రెడ్డి కి భీష్మ అవార్డ్ ప్రకటించి శాలువా తో సత్కరించారు

## ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కృషి



**- డాక్టరేట్ పొందిన బచ్చు రాము**

ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం శాయశక్తుల కృషి చేస్తానని బిజెపి వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము అన్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వనపర్తి లోని వాసవీ భవన్ లో సోమవారం సామాజిక సేవలో డాక్టరేట్ పొందిన బచ్చు రాముకు అభినందన సభ నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం సభ్యులు మాట్లాడుతూ రాజకీయంగా బచ్చురాం ఎదగాలని, అందుకోసం ఆర్యవైశ్య సంఘం పూర్తి సహాయ సహకారాలు అందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం యువజన సంఘం అధ్యక్షులు బచ్చు వెంకటేష్, ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు దేవరాజు, సంఘం సభ్యులు పాల్గొన్నారు

## విద్యార్థుల సామర్థ్యాల పెంపును కృషిచేయాలి

**- వనపర్తి జిల్లా విద్యాశాఖ ఐ ఈ కోఆర్డినేటర్ యుగంధర్**

**కరపత్రం వనపర్తి ప్రతినిధి:**



మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల , కె డి ఆర్ నగర్ వనపర్తిని సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించిన జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ యుగంధర్. నాలుగో తరగతి మరియు 5వ తరగతి విద్యార్థుల యొక్క గణిత మరియు ఆంగ్ల భాష సామర్థ్యాలను పరిశీలించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు జాలి ఫోనిక్స్ యాక్టివిటీస్ ద్వారా ఇంగ్లీష్ అక్షరాలను, పదాలను పలకడం, చదవడం రాయడం నేర్పిస్తున్నారు. తరగతిలో మెజారిటీ విద్యార్థులు ఇంగ్లీష్ చదవడం రాయడం చేస్తున్నారు. ఉపాధ్యాయులందరూ ఎఫ్ ఎల్ ఎన్ ప్రకారము బోధన చేయాలని విద్యార్థుల యొక్క సామర్థ్యాలు పెంపుకై కృషి చేయాలని తెలిపారు తెలిపారు.

## దేశ దిశ దశ ని మార్చిన ఘనత మాజీ ప్రధాని పీవీ దే..

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులుజువ్వాడి కృష్ణారావు**

**కరపత్రం న్యూస్ కోరుట్ల: డిసెంబర్ 23**

భారతదేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో దేశ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తొలి తెలుగు ప్రధాని శ్రీ పీవీ నరసింహారావు అని ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితి నుండిఅప్పటి యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం దేశంలోని బంగారాన్ని సైతం విదేశీ బ్యాంకుల్లో కుదవ పెట్టగా ఆ పరిస్థితుల నుండిదేశాన్ని గట్టెక్కించిన గొప్ప మహానుభావుడు పీవీ నరసింహారావు అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి



కృష్ణారావు అన్నారు ఈరోజు మాజీ ప్రధానమంత్రి శ్రీ పివి నరసింహారావు వర్ధంతి సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో మాట్లాడుతూ బహుభాషా కోవిదుడు దేశ ఆర్థిక రంగ సంస్కరణలకు ఆద్యుడు అయిన పీవీ నరసింహారావు మన తెలుగువాడు కావడం మనందరికీ గర్వకారణం అని అన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరమాండ్ల సత్యనారాయణ పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మచ్చ కవిత మ్యాకల నర్సయ్య మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్ఎంబేరి నాగభూషణం పుప్పాల ప్రభాకర్ ఏం బేరి సత్యనారాయణ వాసం అజయ్ తెడ్డు విజయ్ చిట్యాల అశోక్ యూటుబ్ రాజు తదితరులు పాల్గొన్నారు

## భూ భారతితో ప్రజలకు మేలు.

**- కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీజువ్వాడి నర్సింగరావు.**

**కరపత్రం ప్రతినిధి,మెట్ పల్లి, డిసెంబర్ 23.**



ప్రభుత్వం కొత్తగా అమల్లోకి తీసుకు వస్తున్న భూ భారతి తో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన ధరణి వల్ల భూ సమస్యలు పరిష్కారం కాక లక్షలాది ప్రజలు ఇప్పటికీ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆ పథకం తో బీ ఆర్ ఎస్ నాయకులకు లబ్ధి కలిగిందే తప్ప ప్రజలకు కాదు. ఎంతో విలువైన భూములను ధరణి తో కాజేశారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ధరణిని లోపాలను సమూలంగా మార్చి భూ భారతీ ని అమల్లోకి తెస్తుందని తెలియజేశారు. శనివారం అసెంబ్లీ దీనికి ఆమోద ముద్ర వేయడం సంతోషకరం. 2014 కు ముందు కాంగ్రెస్ ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలు రైతులకు ఎన్నో విధాలుగా ప్రయోజనం కలిగించాయి. ఆ తరువాత పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ రైతులు ఇబ్బందులు పడే విధంగా పాలన సాగించిందనిఈ సందర్భంగా అన్నారు. ధరణి లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించడం లో పూర్తిగా విఫలమైంది. ప్రజా ప్రభుత్వం లో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. దీనికి కోరుట్ల నియోజకవర్గ ప్రజలు ఆయనకు అండగా ఉండాలని విజ్ఞప్తి కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగ రావు తెలియజేశారు..

## జర్నలిస్టులకు డబ్ల్యూజేఐ అవార్డులు

**- దరఖాస్తుల ఆహ్వానం**
**- బ్రోచర్ విడుదల**

**కరపత్రం న్యూస్ హైదరాబాద్::: డిసెంబర్ 23**

సమాజ హితం కోసం నిరంతరం పనిచేసే పాత్రికేయ రంగంలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్నవారికి అవార్డులు ఇవ్వనున్నట్లు వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా తెలంగాణ శాఖ ప్రకటించింది. హైదరాబాద్ లోని జర్నలిస్టుల కాలనీలో సోమవారం 2024 అవార్డుల బ్రోచర్ ను రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎన్ కృపాకర్, రాష్ట్ర అధ్యక్షులు రాణా ప్రతాప్, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు తాడూరి కరుణాకర్, కార్యదర్శి క్రాంతి లు విడుదల చేశారు. మూడు కేటగిరీలలో జర్నలిస్టులకు అవార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్



మీడియా తో పాటు డిజిటల్ మీడియాకు ఈ ఏడాది నుంచి అవార్డులు ఇస్తున్నట్లు వారు చెప్పారు. ప్రతి విభాగం నుంచి ప్రతిభావంతులను ఎంపికచేసి ఈ అవార్డులను బహూకరించనున్నారు. సీనియర్ జర్నలిస్ట్ వల్లీశ్వర్ నేతృత్వంలోని స్క్రీనింగ్ కమిటీ విజేతలను ఎంపిక చేయనుంది. వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న ఆసక్తిగల వారు జనవరి 10వ తేదీలోగా ఎంట్రీలు సంబంధిత వెబ్సైట్ కి పంపించాలని కోరారు. జనవరి మూడోవారంలో హైదరాబాద్ లో పురస్కార ప్రదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

**హైదరాబాద్ కమిటీ ప్రకటన**

జర్నలిస్టుల సంక్షేమం కోసం దేశ వ్యాప్తంగా కృషి చేస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ కమిటీని ప్రకటించింది. అధ్యక్షులుగా బాలక్రిష్ణ, ఉపాధ్యక్షులుగా కోటిరెడ్డి, నవత, కార్యదర్శిగా పవన్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా శ్రీ హర్ష కోశాధికారిగా సావర్కర్ లను ప్రకటించారు. రాబోయే రోజులు సభ్యత్వ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. . జాతీయ భావజాల వ్యాప్తికి, పాత్రికేయులను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు అందరూ కలిసి పని చేయాలని సూచించారు.

## క్యాలండర్,డైరీ ని ఆవిష్కరించిన మాలల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బొల్లం మల్లేశం



**కరపత్రం: ధర్మారం డిసెంబర్ 23:**

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో కరీంనగర్ సంజీవని నర్సింగ్ హోమ్ వారి సహకారంతో ముద్రించిన 2025 నూతన క్యాలండర్,డైరీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ల్యాబ్ ఇన్చార్జి కొక్కొండ అంజా చారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ మాలల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బొల్లం మల్లేశం,అలయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ తాళ్లపల్లి సురేందర్ గౌడ్ హాజరయ్యారు. అనంతరం బస్టాండు సమీపంలో ఈ యొక్క నూతన క్యాలండర్,డైరీ ని వారి చేతుల మీదుగా ఆవిష్కరించి క్యాలండర్ లను ప్రజలకు,పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: ఈరోజు బస్టాండ్ సమీపంలో 2025 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందని వారు అన్నారు. సంజీవని నర్సింగ్ హోమ్ వైద్యులు ఎం.ఎస్.నవీన్ కుమార్,యం. విజయ లక్ష్మి, శృతి మంత్రి 24 గంటలు కూడా అందుబాటులో ఉంటారని వారు అన్నారు.నిరుపేద కుటుంబాలకు చెందిన వారు ఎవరైనా వచ్చినట్లయితే వారికి అన్ని విధాల్లో హాస్పటల్ వైద్యులు వచ్చిన వారికి అండగా ఉంటారని అన్నారు.ఈ యొక్క ఆవిష్కరణ కార్యక్రమంలో కొక్కొండ అంజా చారి(ల్యాబ్) మామిడిశెట్టి శ్రీనివాస్ ,బాసా నర్సింగరావు, తోడేటి మురళి గౌడ్,మహేందర్,చంద్రయ్య,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## “ఖని “ లో ఘనంగా సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కరపత్రం రామగుండం డిసెంబర్, 23:**

సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సందర్భంగా గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఆర్జీ వన్ యాజమాన్యం ఏర్పాటు చేసిన సింగరేణి ఆవిర్భావ వేడుకలను ప్రారంభించారు...ముఖ్య అతిథిగా రామగుండం శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, గుర్తింపు సంఘం ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా



గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, ఏసిపి రమేశ్, అధికారుల సంఘం నాయకులు మల్లేశ్, స్థానిక కార్పొరేటర్ శ్రీమతి పెద్దెల్లి తేజశ్రీ ప్రకాశ్, సేవా సమితి అధ్యక్షురాలు శ్రీమతి అనితా లలిత్ కుమార్, అధికారులు కిరణ్ బాబు, సారంగపాణి, హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు. వేడుకల ప్రారంభానికి ముందు, జ్యోతి ప్రజ్వలన చేసి, సింగరేణి ఆవిర్భావ దినోత్సవ కేక్ ను కట్ చేసి ఉత్సవాలను ప్రారంభించారు.... అనంతరం ముఖ్య అతిథి ప్రసంగించారు.... సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు.

**... మున్సిపల్ చైర్ పర్సన్ రాణ వేణి సుజాత.**

**కరపత్రం ప్రతినిధి,మెట్ పల్లి, డిసెంబర్ 23.**

జగిత్యాల జిల్లా మెట్పల్లి మున్సిపల్ సాధారణ సమావేశం సమావేశం నిర్వహించారు. సభకు అధ్యక్షతన మెట్పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రానావేని సుజాత సత్యనారాయణ మాట్లాడుతూ పట్టణంలోని అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు లభిస్తాయని అన్నారు. మెట్పల్లి పట్టణంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే కి ప్రజల సహకరించాలని అన్నారు.



పట్టణంలోని పలు అభివృద్ధి పనుల కు 15 అంశాలపై సభ్యులుఏకగ్రీవంగా ఆమోదించినట్లు తెలిపారు. కౌన్సిలర్లు లంక గంగాధర్, అంగడి పురుషోత్తం, మీనా సుఖేందర్, ఓజ్జల బుచ్చిరెడ్డి, బంగారు కాళ్ళకిషోర్, వారి వార్డులలో ఉన్న సమస్యలపై చర్చించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మోహన్, మెట్పల్లి మున్సిపల్ చైర్మన్ రణవేణి సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు ,మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# పీవీ దేశానికి ఠీవి

**– ఆయన సేవలు మరువలేనివి**
**– పీవీ వర్ధంతి, జాతీయ రైతు దినోత్సవ కార్యక్రమంల పోలాడి రామారావు.**

**కరపత్రం న్యూస్ కరీంనగర్:, డిసెంబర్, 23**

సంస్కరణల శిల్పి, స్థిత ప్రజ్ఞుడు, బహుభాషా కోవిదుడు, రచయిత ,దేశానికి దిక్సూచి,మార్గదర్శి, క్లిష్ట పరిస్థితుల్లో ఆర్థిక సంస్కరణలు ప్రవేశ పెట్టి దేశాన్ని కాపాడిన ఆధునిక భారత నిర్మాతగా తెలంగాణా ముద్దు బిడ్డ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు అని రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు అన్నారు.

సోమవారం సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ రైతు దినోత్సవ కార్యక్రమంలో పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా పీవీ చిత్రపటానికి రైతు నాయకులతో కలిసి పోలాడి రామారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళలర్పించారు పీవీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు దేశ పగ్గాలు చేపట్టిన పీవీ చేపట్టిన సంస్కరణల తో దేశం ఆర్థికంగానే కాకుండా అణుశక్తి విదేశాంగ విధానం శాస్త్ర సాంకేతిక రంగాల్లో అంతర్గత భద్రతలో ఎంతో ప్రగతి సాధించిందని కొనియాడారు.వినూత్న విధానాలను అనుసరించి దేశ సంపదను పెంచిన పీవీ స్ఫూర్తి ప్రస్తుత పాలకులు ఆచరించాలని పోలాడి రామారావు అన్నారు .

అనంతరం నిర్వహించిన రైతు దినోత్సవ కార్యక్రమంలో పోలాడి రామారావు మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాల్లో వస్తున్న మార్పులను రైతులు అంది పుచ్చుకుంటూ వ్యవసాయం లో అధిక దిగుబడులు సాధించాలని అన్నారు, మూస పద్ధతుల ద్వారా చేస్తున్న వ్యవసాయం అధిక నష్టాలను, ఆత్మ హత్యలకు కారణం



అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.వాతావరణం లో వస్తున్న మార్పులకు అనుగుణంగా రైతులు ప్రత్యామ్నాయ పంటలు సేంద్రియ ఆర్గానిక్ వ్యవసాయం చేసి విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ప్రోత్సహించాలని , రైతులు పండించిన అన్ని రకాల పంటలకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించి, గిట్టుబాటు ధర కల్పించి రైతుల అభివృద్ధికి కృషి చేయాలని రామారావు కోరారు.వ్యవసాయ శాఖల అధికారులు ప్రతి పంట సాగు సమయంలో భూసార పరీక్షలు నిర్వహించి రైతులకు సూచనలు, సలహాలు అందించాలన్నారు. వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను విరివిగా ఏర్పాటు చేసి రైతులు, వ్యవసాయ కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాలను కోరారు.వరిపంటకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ ఫామ్, కంది, పెసరు, మిర్చి, వేరుశెనగ, మొక్కజొన్న, డ్రాగన్ ఫ్రూట్స్ లాంటి పంటలను ప్రోత్సహించి, వాటికి కనీస మద్దతు ధర,మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని కోరారు.రైతులు తమ వ్యవసాయ భూముల్లో పంటలు వేసుకునే నిర్ణయాధికారాన్ని రైతుల అభీష్టానికే వదిలి వేయాలన్నారు.

అయితే ప్రత్యామ్నాయ పంటలు, సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు మల్లాల్సిన అవసరం వుందని ఇందుకు ప్రభుత్వాలు ప్రోత్సహించాలని అన్నారు.రైతులకు కల్పిస్తున్న భీమా వయోపరిమితిని 59 సం. ల నుంచి 69 సంవత్సరాల వరకు పెంచి సడలించాలని,50 సం. లు నిండిన రైతులందరికి నెలకు 5 వేల పెన్షన్ సౌకర్యం కల్పించాలని , హెల్త్ కార్డులు అందించాలని, పేద రైతు కుటుంబాల్లోని విద్యార్థులకు విదేశీ విద్యకు 25 లక్షల రూపాయలు ఆర్తిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు.ఆర్థిక స్థితి గతుల ఆధారంగా రైతులకు 80 శాతం రాయితీ తో వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు, విత్తనాలు ఎరువులు పురుగు మందులు,అందజేయాలన్నారు .రైతుల వ్యవసాయాన్ని ఉపాధి హామీ పథకంతో అనుసంధించాలని, పంటల ఫసల్ భీమా పథకాన్ని గ్రామాన్ని యూనిట్ గా పరిగణించి అమలు చేయాలని, పంటల ఉత్పత్తులను గిట్టు బాటు ధరతో వెనువెంటనే ప్రభుత్వాలే నేరుగా కొనుగోళ్లు చేయాలని పోలాడి రామారావు డిమాండ్ చేశారు.రాష్ట్ర రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గూడూరి స్వామి రెడ్డి మాట్లాడుతూ సరైన సమయంలో విత్తనాలు వేసుకోవడం, సమగ్ర నీటి యాజమాన్య, పోషక పద్ధతులు, పంటల మార్పిడి, అంతరపంటల సాగు, రసాయన ఎరువులు, పురుగుల మందు వాడకం తగ్గించేలా ప్రభుత్వాలు రైతులను చైతన్య పరచాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గూడూరి స్వామి రెడ్డి ప్రధాన కార్యదర్శి చందుపట్ల నర్సింహ్మారెడ్డి నాయకులు కంకణాల సరోజన జనార్ధన్ రెడ్డి , విజయా రెడ్డి,తాటి పల్లి రాజన్న విష్ణు దాస్ గోపాల్ రావు, ముచ్చా సమ్మిరెడ్డి, లక్ష్మణ మూర్తి, కరుణాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ ఎంపిడిఓ గా పాకాల శశి కుమార్ రెడ్డి



**కరపత్రం డిసెంబర్ 23**

మల్లాపూర్ మండల అభివృద్ధి అధికారిగా పాకాల శశి కుమార్ రెడ్డి ఈరోజు బాధ్యతలు స్వీకరించారు వారు సారంగాపూర్ మండలం నుండి బదిలీపై వచ్చారు బాధ్యతలు స్వీకరించిన అనంతరం వారు మాట్లాడుతూ మండల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని అలాగే తమ సిబ్బందితో కలిసిపోయి మండల అభివృద్ధికి దోహదపడతానని పేర్కొన్నారు కొత్తగా వచ్చిన మండల అభివృద్ధి అధికారిని కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు ఇట్టి కార్యక్రమంలో మల్లాపురం గ్రామపంచాయతీ కార్యదర్శి జి శ్రీనివాస్ అలాగే నారాయణరెడ్డి వంశీధర్ రెడ్డి మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## మానవత్వాన్ని చాటుకున్న చంద్రసేన యూత్ సభ్యులు.



**కరపత్రం ప్రతినిధి, మెట్ పల్లి, డిసెంబర్23.**

జగిత్యాల జిల్లా మెట్టుపల్లి పట్టణంలోని 21వ వార్డు సంబంధించిన ఒక పేద కుటుంబం ఇంటి యజమాని మరణించగా నిరుపేద కుటుంబానికి చంద్రసేన యూత్ సభ్యులు మేము ఉంటామని సోమవారం భరోసా ఇచ్చారు. ఆ కుటుంబానికి తమ వంతు సహాయంగా 12,500 ఇచ్చి వారికి వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చి మానవత్వాన్ని చాటుకున్నారు. ఏ సమయంలోనైనా మా అండదండలు ఉంటాయని అన్నారు.

## మైనర్ బాలుడిపై అత్యాచారం కేసులో నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

**కరపత్రం మల్లాపూర్:: డిసెంబర్ 23**

మల్లాపూర్ మండలంలోని సిరిపూర్ గ్రామంలో మైనర్ బాలుడు పై గోగుల సాయికుమార్ అనే వ్యక్తికి జగిత్యాల ఫస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష అలాగే 2000 రూపాయల జరిమానా విధించింది వివరాల్లోకి వెళితే మైనర్ బాలుడిని నిందితుడు మామిడికాయలు తెచ్చుకుందామని వెంట గ్రామ శివారులోకి తీసుకెళ్లి అత్యాచారం జరిపాడు ఈ ఘటనపై అప్పటి మల్లాపూర్ ఎస్సై పృథ్వీధర్ కేసు నమోదు చేయగా అప్పటి మెట్పల్లి సీఐ రవికుమార్ నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపారు కేసు విషయంలో పోలీసులు సాక్షులను శాస్త్రీయ ఆధారాలను సేకరించి కోర్టుకు సమర్పించారు జగిత్యాల ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు జడ్జి నీలిమ విచారణ చేపట్టి నిందితుడిని దోషిగా తేల్చి శిక్ష విధించారు ఇట్టి కేసులో ప్రతిభ కనబరిచిన అప్పటి ఎస్సై పృథ్వీధర్ సిఐ రవికుమార్ కోర్టు కానిస్టేబుల్ రంజిత్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు బాధితుడికి న్యాయం జరిగినందుకు పోలీసు శాఖ సంతోషం వ్యక్తం చేసినారు

## యాదగిరిగుట్టలో ఉత్తమ రైతు అవార్డు అందుకున్న రత్న గారి మానస రాజేశ్వర్ రెడ్డి



**కరపత్రం నిజాంపేట్ ప్రతినిది..**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో ఆదివారం నిర్వహించిన జాతీయ ఉత్తమ రైతు అవార్డు గ్రహీతల కార్యక్రమంలో మెదక్ జిల్లా నిజాంపేట మండలం కల్వకుంట గ్రామానికి చెందిన రత్న గారి మానస రాజేశ్వర్ రెడ్డి,అవార్డు అందుకున్నారు.క్షేత్రస్థాయిలో పరిశీలించిసంబంధిత అధికారులు రత్నగారి మానస రాజేశ్వర్ రెడ్డిలను ఎంపిక చేసి యాదగిరిగుట్టలో అవార్డును కన్వీనర్ పావని రెడ్డి, నేతృత్వంలో చేర్మెన్ గున్న రాజేందర్ రెడ్డి,యానాల ప్రభాకర్ రెడ్డి,చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమానికి రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి,ఆలేరు ఏమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ వీఫ్ బిర్ల ఐల్లయ్య, పాల్గొన్నారు.ఈసందర్భంగా రత్నగారి రాజేశ్వర్ రెడ్డి. మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న తనను జాతీయ ఉత్తమ రైతు అవార్డు గ్రహీత కార్యక్రమంలో మెదక్ జిల్లా నుండి ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని మంచి ఫలితాలు సాధిస్తామని ఆయన పేర్కొన్నారు.

## వరినాట్లు వేసిన విద్యార్థులు



**కరపత్రం నిజాంపేట్ ప్రతినిది..**

నిజాంపేట మండల పరిధిలోని నగరం తండా గ్రామంలో జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులచే వరి నాట్లు వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి మాట్లాడుతూ దేశానికి వెన్నుముక రైతు రైతు పండించిన పంటని మనం తింటున్నామని రైతు యొక్క ప్రాముఖ్యత విద్యార్థులకు తెలియపరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేష్ కల్పన సోనా పాల్గొన్నారు.

## దేశానికి పీవీ చేసిన సేవలు మరువలేనివి..ప్రణవ్.

**– ఆర్థిక సంస్కరణలకు ఆద్యం పోసిన మేధావి పీవీ.**
**– కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పీవీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ప్రణవ్.**

**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ డిసెంబర్ 23...**

క్లిష్ట పరిస్థితుల్లో దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టీ,టెక్నాలజీ,మొబైల్ రంగంలో ప్రైవేటీకరణ చేసి దేశంలో వినూత్న మార్పు తీసుకొచ్చి దేశం అభివృద్ధి విషయంలో ఇతర దేశాలకు పోటి పడేలా చేసిన వ్యక్తి పీవీ నరసింహారావు అని ఆయన తీసుకున్న నిర్ణయాలే దేశానికి పునదిరాళ్ళుగా మారాయని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమవారం నాడు పీవీ 20వ వర్ధంతి సందర్భంగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ బహుభాషా కోవిదుడుగా పేరుగాంచి కార్యకర్త స్థాయి నుండి ప్రధాని వరకు పనిచేసి కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేశారని అన్నారు.విద్యా వ్యవస్థలో నవోదయ పాఠశాలను నెలకొల్పి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తోడ్పాడని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సింగరేణి నినాదం ఒకే కుటుంబం, ఒకే లక్ష్యం, ఒకే గమ్యం గోడ మీద రాతలకే పరిమితమైందని...

**క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ యూనియన్ నాయకులు కుమారస్వామి అసహనం వ్యక్తం చేశారు......**

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 23....**

పెద్దపల్లి జిల్లా గోదావరిఖని సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో కాంట్రాక్టు కార్మికులతో కలిసి ఆయన నిరసన వ్యక్తం చేశారు. కాంట్రాక్టు కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆయన ఆర్జీ-1 జిఎం లలిత్ కుమార్ కు వినతి పత్రం సమర్పించారు. సంస్థ అభివృద్ధి, ఉత్పత్తిలో భాగస్వాములైన కాంట్రాక్టు కార్మికులను యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. బొగ్గు ఉత్పత్తిలో పర్మనెంట్ కార్మికులతో సమానంగా విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సమాన హక్కులను కల్పించాలని కుమారస్వామి డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికుల తోపాటు వారి కుటుంబ సభ్యులకు సింగరేణి ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం అందించాలని... ఖాళీగా ఉన్న క్వార్టర్లను వారికి కేటాయించాలని యాజమాన్యానికి సూచించారు. అధికారికంగా చెందాల్సిన వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని... సంస్థ లాభాల వాటాను కాంట్రాక్టు కార్మికులకు పాంచాలన్నారు. సింగరేణి సంస్థ నవ వసంతంలోకి అడుగుపెడుతున్న వేళ కాంట్రాక్టు కార్మికులకు చట్ట ప్రకారం హక్కులు కల్పించాలని కుమారస్వామి కోరారు.

## సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ప్రారంభించిన అర్జీ -1

**– జిఎం.లలిత్ కుమార్**

**కరపత్రం రామగుండం డిసెంబర్,23:**



ఆర్జీవన్ ఏరియాలో సింగరేణి 136వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జిఎం లలిత్ కుమార్ ప్రారంభించారు ఆర్ జీవన్ జీఎం కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంకి చేరుకుని పథకావిష్కరణ చేసిన అనంతరం స్టాల్స్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జయంతి వేడుకలను కార్మికులతో కలిసి జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు సింగరేణిలో కొత్త శకం ప్రారంభమవుతుంది అని సింగరేణిలో మహిళ కార్మికులతో పాటు అన్ని విభాగాలలో సూపర్వైజర్లు అధికారులు ఇంజనీర్లు రానున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి నాయకులు మడ్డి ఎల్లయ్య ఆరేల్లి పోశం కవ్వంపల్లి స్వామి డీజీఎం పర్సనల్ ఆఫీసర్ కిరణ్ బాబు ఓసిపి 5 పిఓ చంద్రశేఖర్ సింగరేణి సిఎంఓఎ ఐ వైస్ ప్రెసిడెంట్ పొనుగోటి శ్రీనివాస్ తోపాటు అధికారులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు

Published,Printed by owned by AKULA MALLIKARJUN Printed at : mallikarjuna aapset printers metpally, H.no_5_1_370, Laxmi Complex,rathala pumpu, korutla town and mandal, Dist, karimna Editer : AKULA A. MALLIKARJUN.CELL- 9440446946, EMail, mallikarjun akula4@gmali.com. RNI No_TEL/TEL/2015/63451